

నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 18 జూలై 2024
తెలంగాణ ప్రాంతీయం

### పాలేరు నియోజవర్గంలో

# దయాకర్ రెడ్డి పర్యటన

- పైనంపల్లి, జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాంల నిర్మాణానికి స్థల పరిశీలన
- కూసుమంచి మండలంలో పలు కుటుంబాలకు పరామర్శ
- పెద్దతండా గ్రామంలో ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాల సందర్శన

**పాలేరు జూలై 17(నినాదం న్యూస్)**
తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నేలకొండపల్లి మండలం రామచంద్రాపురంలో ఉన్న చెక్‌డ్యాం ఎత్తు పెంచే అంశంతో పాటు రామచంద్రాపురం, పైనంపల్లి గ్రామాల మధ్య నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అనంతరం కూసుమంచి మండలం జక్కేపల్లిలో నూతన చెక్ డ్యాం ఏర్పాటుకు స్థల పరిశీలన చేశారు. అలాగే ఈశ్వరమదారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ సూర్య నారా యణ రెడ్డి తండ్రి చనిపోగా దశదిన కర్మకు, జుజ్జులరావు పేటలో కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శి ంచారు. చిత్రపటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. ఖమ్మం రూరల్ మండలంలోని పెద్ద తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలను సందర్శించారు. విద్యార్థిను లతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి వారి సమస్యలను తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. నేలకొండపల్లి మండల నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, కొడాలి గోవింద రావు, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, మంకెన వాసు, పెండ్ర అంజయ్య, జూకూరి గోపాల్ రావు, హఫీజుద్దీన్ రమేష్ రెడ్డి, జీవన్ రెడ్డి, యడవల్లి రామి రెడ్డి, చాట్ల పరుశురాం, వినోద, బాసు, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.





# గంజాయి 'మత్తు'లో యువత



**కేసముద్రము, జూలై 17, (నినాదం న్యూస్)**
విద్యార్థులు యుక్త వయసులో విద్యాబుద్ధులు నేర్చుకుని, ఉన్నత విద్య, ఉద్యోగాలు సాధించాల్సిన యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవితను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు. కుటుంబానికి, గ్రామానికి మంచి పేరు తెస్తాడని తల్లిదండ్రులు కలలు కంటుంటే, వీరు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకింది. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడుతూ చోరీలకు పాల్పడుతూ, ఇతరుల పై దాడులు చేస్తూ ప్రమాదాలకు పాల్పడడం, ప్రేమ వ్యవహారాలు తదితర కారణాలే కాకుండా తల్లిదండ్రులను డబ్బులు అడగడం ఇవ్వకపోతే దాడులు చేస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తుంన్నాయి. గంజాయి మాఫియా ఇంటర్, డిగ్రీ విద్యార్థులే లక్ష్యంగా కొన్ని గ్రామాలను, గ్రామ శివారులో ఉన్న గుట్టలను, అడ్డాగా చేసుకొని వ్యాపారానికి దిగారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. యువకులే మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. గత సంవత్సరం కేసముద్రం పట్టణంలో అప్పటి ఏస్ ఐ సుమారు 16 కేజీ ల గంజాయిని పట్టుకోవటం తో ఉలిక్కి పడిన పట్టణం, ఆ సంఘటన తో గంజాయి ఏ మేర విక్రయాలు సాగుతున్నాయో అనడానికి నిదర్శనం. కొందరు యువకులు మద్యం, మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకు ంటున్నారు. సిగరెట్‌లోని తంబాకును దులిపేసి దాని స్థానంలో గంజాయిని నింపుకొని దమ్ము లాగిస్తూ హుక్క తరహాలో యువకులకు అలవాటు చేసింది. మత్తుకు అలవాటు పడిపోయిన యువకులు నేరాలకు అలవాటు పడిపోతున్నారు.

**మత్తే ప్రపంచం..** ఒకరితో ఒకరు స్నేహం చేస్తూ గంజాయి వ్యసనాన్ని అంటురోగంగా చేసుకుంటూ మత్తే ప్రపంచంగా యువత గంజాయికి బానిసౌవుతుంది. బానిసలుగా మారిన యువకుల శరీరాకృతి సైతం మారిపోయి మానసిక రోగులుగా విచిత్రంగా వ్యవహరిస్తున్నారు. తొలి దశలో గుర్తించలేని తల్లిదండ్రులు ఆలస్యంగా తెలుసుకొని తమ పిల్లలకు కౌన్సిలింగ్ లు ఇప్పిస్తూ మామూలు స్థితికి తీసుకొచ్చేందుకు పడరాని పాట్లు పడుతున్నారు.

-మిగతా 2లో

# విద్యకు ప్రభుత్వం పెద్దపీట

- మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు
- కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభం



**రంగారెడ్డి ప్రతినిధి, జూలై 17 (నినాదం న్యూస్) :**
రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్‌లో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయమును ప్రారంభించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర ఐటీ శాఖ, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ చిన్నారులు అందరు బాగా చదువుకోవాలని వారే రాబోయే కాలంలో సమాజానికి దేశానికి, రాష్ట్రానికి గొప్ప మానవ వనరులని అన్నారు. కేంద్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కస్తూర్బా గాంధీ పేరిట పేద విద్యార్థుల చదువుకై బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులు చదువుకునే సదుపాయం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఈనెల 18వ తేదీ నుంచి లక్ష రూపాయల రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం 7 వేల కోట్ల రూపాయలను వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కాలంలో విద్యకు, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఆమన్ గల్ లో 50 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. చదువు చెపుతున్న తరుణంలో ప్రభుత్వం బాధ్యతగా చిన్నారులకు అందర్నీ చదివించాలని చదువుకు ఎలాంటి ఆటంకం -మిగతా 2లో

### తొలి ఏకాదశితో

# కిటకిటలాడిన ఆలయాలు





**అల్వాల్, జూలై 17 ( నినాదం న్యూస్)**
తొలి ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని దేవాలయములు భక్త జనులతో కిక్కిరిసిపోయాయి. టెంపుల్ అల్వాల్ లో ఉన్న పండరి నాద దేవాలయంలో దర్శనమునకు భక్తులు బారులు తీరారు. స్వామివారికి అభిషేకం గావించారు. బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులతో బారులు తీరారు. అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంబికా గౌడ్, వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుకున్నారు.

**మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో**
తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ వ్యవ స్థాపకులు కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి, వేకువ జామున అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహ కారం అవసరం ఉన్నదని తగు విరా ళాలు అందజేసి అభివృద్ధికి పాటుప డాలని భక్తులను ఆయన కోరారు, జంట నగరాలలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తున్న ఏకైక దేవాలయం మరకత లక్ష్మీ గణపతి దేవాలయం అని తెలియజేశారు.



# విద్యకు ప్రభుత్వం పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి..)

కలగకూడదని పేదరికం అడ్డంకి కాకూడదని ఆలోచన చేసి కార్పొరేట్ స్థాయిలో ఈనాడు కస్తూర్బాగాంధీ విద్యాలయాల నిర్మాణాలను చేపట్టి ప్రారంభం చేసుకుంటున్నామని అన్నారు. మీరందరూ బాగా చదువుకుని ఉద్యోగాలు సాధించాలని టీచర్లు , తల్లిదండ్రులు గర్వించే విధంగా ఒక మార్గం ఎంపిక చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థులకు బోధన అందిస్తూ వారు ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేస్తున్న టీచర్లకు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి దేశ ప్రపంచ స్థాయిలో గర్వించదగ్గ నైపుణ్య కేంద్రాలను ఈ రాష్ట్రంలో నిలపాలని అతి త్వరలో హైదరాబాదులో శిక్షణ ఇవ్వడానికి నైపుణ్య కేంద్రాలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చి నైపుణ్యతను పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకున్న వ్యక్తికి నూటికి నూరు శాతం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో త్వరలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే కావలసింది విద్య మాత్రమేనని అన్నారు. మనిషి తలుచుకుంటే ఏదైనా సాధించగలమని, అందుకు పట్టుదలతో అంకిత భావంతో విద్యను అభ్యసిస్తే ఏదైనా సాధించగలమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్ప రాష్ట్రంగా, దేశానికి తలమానికంగా ఎదిగే విధంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ముందుకెళ్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15వ తేది లోపు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని అన్నారు. గ్రామాల్లో చదువుకున్న వారు నేడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారని పెద్ద పెద్ద సంస్థల్లో పని చేస్తున్నారని అన్నారు. సమయం గడిచిపోతే మళ్ళీ తిరిగి రాదని, సమయాన్ని వృధా చేయకుండా మీరందరూ కూడా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని మీ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి బాధ్యత తీసుకునే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మల్లు రవి, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అచ్చంపేట శాసన సభ్యులు వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, కందుకూరు ఆర్డీఓ సూరజ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, ఎంఈఓ, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హరీష్ రావును కలిసిన బిఆర్ఎస్ నాయకులు

**అల్వాల్, జూలై 17( నినాదం న్యూస్) అల్వాల్**

మచ్చ బొల్లారం మచ్చ బొల్లారం బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలుసుకొని సత్కరించారు, టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే ప్రయత్నంలో అండగా ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, యాదవ్, శోభన్ బాబు, సతీష్, జావిద్ హనుమాన్ చారి, రాజేష్ చారి పాల్గొన్నారు.



# క్రమశిక్షణ,మంచి ప్రవర్తనలు విజేతలుగా నిలబెడతాయి

**- డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి**



**మునగాల,జులై 17 (నినాదం న్యూస్):**

దురలవాట్ల తో విద్యార్థులు జీవితాలు కోల్పోతారని,వాటి పర్యవసానాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కోదాడ డి.ఎస్.పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆకుపాముల ఎన్.ఆర్.ఎస్ కాలేజ్ పేరెంట్స్ మీట్ ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.ఎస్.పీ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో కీలక దశ అయిన ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు క్రమశిక్షణ తో వుండి మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని, అలాంటి విద్యార్థులు తమ జీవితంలో విజేతలుగా నిలబడతారని, విద్యార్థులు సరదా కోసమో, ఉత్సాహం కోసం దురలవాట్లు బారిన పడే అవకాశం వుందని,అలాంటి వాటి పట్ల అప్రమత్తత తో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి తప్ప ఆడంబరాలు కోసం విలాసాలకు అలవాటు చేయవద్దని సూచించారు. ప్రస్తుతం విద్యార్థులు మొబైల్ ఫోన్ల వాడకం వల్ల విద్యార్థులు ఎక్కువగా చెడు మార్గం పడుతున్నారని, విద్యార్థులకు మొబైల్ ఫోన్ వినియోగం అవసరమైన వరకు అనుమతించాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు వారి అవసరాలకు తగిన డబ్బు మాత్రమే అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా వుంటున్నారని, దీనివల్ల విద్యార్థుల చదువే కాక జీవితాలు కూడా నాశనం అవుతాయన్నారు. గంజాయి, డ్రగ్స్ రవాణా, అమ్మకాలు,వినియోగం పై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలిపారు. కాలేజ్ యాజమాన్యాలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రవర్తనను గమనించాలన్నారు. విద్యార్థులకు పోలీసు శాఖ, రవాణా శాఖ నిబంధనలు తెలియపరచి వాటిని పాటించే విధంగా చూడాలన్నారు. ఎన్ ఆర్ ఎస్ కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ కాలేజ్ నిర్వహణలో భాగంగా విద్యార్థుల క్రమశిక్షణ కు తాము అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.క్రమశిక్షణ తో విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నామని, ప్రతి విద్యార్థి పై సునిశితంగా దృష్టి పెట్టి వారు మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపల్ జీ వీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీని హర్షిస్తూ నేడు ర్యాలీలు

**పాలేరు జూలై 17(నినాదం న్యూస్)**

లిపాలేరు : ఈ నెల 18వ తేదీన అనగా గురువారం నుండి రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీని హర్షిస్తూ పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాలుగు మండలాల్లో మధ్యాహ్నం 2 గంటల నుండి ట్రాక్టర్ ర్యాలీలకు పిలుపునిచ్చినట్టు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. నేలకొండపల్లి మండలంలో సత్యసాయిబాబా ఆలయం నుండి నేలకొండపల్లి మార్కెట్ యాడ్ వద్ద గల రైతు వేదిక వరకు, కూసుమంచి మండలంలో పాలేరు నుండి కూసుమంచి రైతు వేదిక వరకు, ఖమ్మం రూరల్ మండలంలో మద్దులపల్లి నుంచి పొన్నెకల్ రైతు వేదిక వరకు, తిరుమలాయపాలెం మండలంలో పిండిప్రోలు నుండి దమ్మాయిగూడెం రైతు వేదిక వరకు ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ర్యాలీ అనంతరం సాయంత్రం 4 గంటలకు ఆయా రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో లబ్దిదారులు, రైతులు పాల్గొంటారన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని రుణమాఫీని లాంఛనంగా ప్రారంభించి నేరుగా లబ్ధిదారులు, రైతులతో ప్రసంగిస్తారని తెలిపారు. కావున నాలుగు మండలాలకు చెందిన రుణమాఫీ లబ్ధిదారులు, రైతులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# గంజాయి 'మత్తు'లో యువత

(మొదటిపేజీ తరువాయి..)

**తల్లి తండ్రులదే బాధ్యత కదలికలపై దృష్టి పెట్టాలి**

పిల్లల కదలికలను తల్లిదండ్రులు గమనించాల్సిన అవసరం ఉంది. ఒకసారి వ్యసనం భారిన పడితే. వాటి నుంచి తప్పించుకునేందుకు శ్రమించాల్సి వస్తుంది. ఒత్తిడి కారణంగానో ఒంటరితనం భావనతో కొందరు చెడు స్నేహాలతో మరికొందరు. ఈ ఊబిలోకి దిగుతున్నారు ఒక్కసారి మద్యం, గంజాయి తాగితే, మనసు దానిపట్ల ఆకర్షణ పెరిగిపోయి. మానసిక సంఘర్షణకు లోనవుతుంటారు. మెదడును ఉత్తేజపరిచే మద్యం క్రమంగా దానికి బానిసను చేస్తుంది. తర్వాత మెదడు చురుకుదనం కోల్పోతుంది. మానసిక పరిస్థితి ఆందోళనకరంగా మారుతుంది.

**ప్రాథమిక స్థాయిలోనే అరికట్టాలి**

మత్తుకు జనిపై తీవ్ర మానసిక సమస్యలకు దారితీయక ముందే అప్రమత్తం కావాలని వైద్యులు సూచిస్తున్నారు. అతిగా మద్యం పొగ, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు తలెత్తుతాయి. ఇలాంటివాటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాల్సిన అవసరముంది. కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. రాత్రివేళల్లో పార్టీలంటూ తరచూ పిల్లలు స్నేహితుల్లో కలిసి బయటకు వెళ్తుంటే ఆరాంటి వారిపై ఒకన్నేసి ఉంచాల్సిందే. ముఖ్యంగా ఇంట్లో భార్యా భర్తలు ఉద్యోగులైతే పిల్లల్ని అశ్రద్ధ చేయడం కనిపిస్తోంది. దీంతో వారిలో తాము ఒంటరి అనే భావన కలిగి చివరికి చెడు వ్యసనాలకు అలవాటుపడుతారు. ఇంట్లో పెద్దలకు సమయం లేకపోయినప్పటికీ పిల్లలతో గడిపేందుకు ప్రణాలిక వేసుకోవాల్సిన అవసరం ఉంది. కనీసం వారంలో ఒకరోజైనా పూర్తిగా వారితో గడపాలని మానసిక వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చిన్నప్పటి నుంచి విలువలు నేర్పిస్తూ పిల్లలకు తల్లిదండ్రులే ఆదర్శంగా నిలువాలని సూచిస్తున్నారు. యువత పక్కదారి పడుతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా లేకపోతే అనేక ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నాయి. పిల్లల తల్లిదండ్రులు వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాలి. కాలేజీలకు వెళ్తున్నారా లేదా, ఎవరితో తిరుగుతున్నారు, ఏం చేస్తున్నారు అనే అంశాలపై దృష్టి సారించాలి. లేదంటే పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని వైద్యులు పేర్కొంటున్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమాత్రం తేడా కనిపించినా తల్లిదండ్రులు అప్రమత్తం కావాలని సూచిస్తున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం**

**- కేసముద్రం ఎస్ఐ వంశీదర్**

గంజాయికి బానిసలు అవుతున్న యువత చెడువ్యసనాలు పట్టకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. యువత తమ ఉజ్వల భవిష్యత్తును, ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దు. గంజాయి రవాణా చేసిన, అమ్మిన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాం. సమాచారం తెలిస్తే వెంటనే 100కు సమాచారం ఇవ్వాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతాం.

# రైతు వేదికలో రైతులు సంబరాలు చేసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 17 నినాదం న్యూస్**

రైతులు రుణమాఫీ చేస్తున్నమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని రైతులంతా సంబరాలు జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామినేని రవీందర్ పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని గొర్లవీడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లక్షత ప్రారంభమై క్రమక్రమేనా ఆగస్టు 15వ తేదీ వరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలిపారు జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతులందరూ ఆయా రైతు వేదికల్లో సంబరాలు జరుపుకోవాలని రవీందర్ కోరారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులతో సమన్వయమై కార్యక్రమాల్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు



### - జిల్లా వైద్యాధికారి

**మునగాల,జులై 17( నినాదం న్యూస్):**
పరిసరాలు పరిశుభ్రం ఉన్నప్పుడే వ్యాధులను అరికట్టవచ్చు అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. బుధవారం మునగాల మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల పరిధిలోని తాడువాయి గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సూర్యాపేట జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్నందువల్ల సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ,సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేస్తున్నట్లు,ప్రజలలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కీటక జనిత వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందువల్ల అన్ని శాఖల సమన్వయంతో పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో , మండల స్థాయిలో , గ్రామస్థాయిలో ఉన్న అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు తెలియజేశారు. తాడువాయిలో గత అయిదు రోజులుగా వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యాదికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జ్వరపీడుతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం గ్రామంలో పారిశుద్యాన్ని పరిశీలించారు. పారిశుధ్యం మెరుగు కొరకు అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలని,దోమలు కుట్టకుండా చూసుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పాటించాలని దీనివల్ల దోమల నివారణ సాధ్యం అవుతుందని,వైద్య సిబ్బంది ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు. యాంటీ లార్వా స్ప్రేయింగ్ యాక్టివిటీ నిరంతరం కొనసాగుతుందని, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించాలని,మురుగు నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి ఎప్పటికప్పుడు ఆయిల్ బాల్స్ తయారుచేసి వాటిలో వేసే విధంగా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జ్వర పీడితులకు మెరుగైన చికిత్స అవసరమైతే సూర్యాపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సీజనల్ జ్వరాలు పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికైనా జ్వరానికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నివారణ డివిజన్ అధికారి ఎం సుదర్శన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల వైద్యాధికారి డాక్టర్ శ్రీశైలం,పల్లె దవఖాన వైద్యాధికారి వైష్ణవి, పబ్లిక్ హెల్త్ నర్స్ శారద, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్,ఆరోగ్య కార్యకర్తలు లింగం రామకృష్ణ లింగయ్య,సుచరిత మమత ,ఆశా కార్యకర్తలు కలమ్మ, మయూరి పాల్గొన్నారు.



# రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటనను స్వాగతిస్తున్నాం

### సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం న్యూస్)**
అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్ ను 50 వేల నుండి 2 లక్షలు,లక్ష రూపాయలు పెంచుతామని మంత్రి సీతక్క ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని సిపిఐ ఏఐటియుసి నేతలు తెలిపారు. కేవలం ప్రకటనల వరకే పరిమితం కాకుండా వెంటనే జిఓ జారీ చెయ్యాలని బుధవారం జగతగిరిగుట్ట సీపీఐ కార్యాలయంలో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు ఏసురత్నం మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్నో ఉద్యమాలు చేశామని అన్నారు. గత ప్రభుత్వం అంగన్వాడీ కార్మికులపై నిర్బంధం పెంచి,చివరికి ఎన్నికల సమయంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి అంగన్వాడీ సమస్యలపై అప్పటి మంత్రి హరీష్ రావ్‌తో అనేక సార్లు చర్చలు జరిపిన ఫలితాలు శూన్యమని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి 6 నెలలు గడిచినా ప్రకటించక పోవడం వల్ల గత నెల రోజులుగా అంగన్వాడీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తుంటే స్పందించి మంగళవారం రాత్రి రాష్ట్ర మంత్రి సీతక్క ప్రకటించడం కార్మికుల విజయమని అన్నారు. ప్రభుత్వ భూముల,చెరువుల పరిరక్షణ కొరకు ఏర్పాటు చేసిన హైడ్రా నేతృత్వంలో భూములు, చెరువుల కబ్జాలను అరికట్టాలని, మంగళవారం రాత్రి హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరికిచెరువు,మహాదేవ పురంలో అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని పేర్కొనడం సీపీఐ గా స్వాగతిస్తూ ఆ రెండు నిర్మాణాలే కాకుండా సర్వే నెంబర్ 348/1,వెంకటేశ్వర దేవలయా స్థలం,సర్వే నెంబర్ 326,342,329,307,119 లలో అక్రమ నిర్మాణాలు ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్యాక్స్ సాగర్, గంధం చెరువు,అంబిర్ చెరువు, సురారం చెరువులతో పాటు అనేక చిన్న చితక చెరువులు కబ్జా అయ్యాయని వాటి వివరాలను హైడ్రా కమిషనర్‌కు సీపీఐ ఆధ్వర్యంలో పూర్తి వివరాలతో అందజేస్తామని వివరించారు. కబ్జాదారులపై చర్యలు తీసుకొని వారి చేతిలో మోసపోయిన బాధితులను కాపాడాలని కోరారు. సిపిఐ కోశాధికారి సదానంద, కార్యవర్గ సభ్యులు ఏఐటీయూసీ అధ్యక్షుడు హరినాథ్, మునిసిపల్ అధ్యక్షుడు రాములు, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, ఏఐటీయూసీ నాయకులు సామెల్, రామస్వామి పాల్గొన్నారు.




## సిపిఎం ఆధ్వర్యంలో గుడిసవాసులకు బోరు మంజూరు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 17 నినాదం న్యూస్**
సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్స రాల క్రితం జిల్లా కేంద్రంలోని పాత ఎర్ర చెరువులో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేద ప్రజలందరికీ మంచినీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మంచినీటి సౌకర్యం కోసం, రెండు లక్షలతో బోరు మంజూరు చేసి ప్రారంభించాడు. పేద ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు పేద ప్రజలంతా ఎమ్మెల్యే సేవలను అభినందించారు. నిలువ నీడలేని ఇంటి పట్టాలి పెంచాలని, రోడ్ల సౌకర్యం, కరెంటు సౌకర్యం, ఇంటి నెంబర్లు ఇప్పించాలని సిపిఎం పార్టీ కోరింది. ఎమ్మెల్యే స్పందించి ఒక్కొక్కటి క్రమంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కోరిన వెంటనే సమస్యలు పరిష్కరించడానికి ముందుకొచ్చిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సిపిఎం పార్టీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దేవాన్ గారు,స్థానిక ప్రజాప్రతి నిధులు, శిరప అనీలు, పిల్లలమర్రి శారద నారాయణ, ముంజం రవీందర్, రజనీకాంత్, రాజిరెడ్డి తో పాటు సిపిఎం నాయకులు వెలిశెట్టి రాజయ్య, గడప శేఖర్, ఆకుదారి రమేష్,మేకల మహేందర్,విజయలక్ష్మి,రజిని,రోజా,రజిత, నూనేటి నరేష్, రాజేందర్, సిహెచ్ రవికుమార్, కే రవి కుమార్, గట్టు శంకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కీలక సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

**పాలేరు జూలై 17(నినాదం న్యూస్)**
పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చుకే అందించేందుకు కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలే చొరవ చూపుతున్నారు. పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామి నారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వ సదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ , శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలి

### తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి

**చేవెళ్ల జులై 17 (నినాదం న్యూస్ ):**
విద్యార్థులకు చదువుతోపాటు క్రీడాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండలం దేవుని ఎర్రవల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు చింపుల సత్యనారాయణ రెడ్డి తన సొంత నిధులతో గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆడుకోవడానికి సామాగ్రిని ఏర్పాటు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని, క్రీడాల వల్ల ఆత్మశార్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవచ్చు అని అన్నారు. క్రీడలు ఆడటం వల్ల నూతన ఉత్సాహం పెంపొందించుకొని, ఎలాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సామ మాణిక్య రెడ్డి ,ఎస్ఎఫ్ఐ నాయకులు అరుణ్ కుమార్, చంద్రయ్య ,బక్కయ్య జంగయ్య, రవి, వెంకటయ్య ,శ్రీనివాస్, మల్లేష్, అంగన్వాడి టీచర్ ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ స్థలాన్ని కాజేయడానికి స్కెచ్

## బిజెపి శాఖ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్



**కుత్బుల్లాపూర్, జూలై 17 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించిన రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాల్ చేయడానికి కొందరు వ్యక్తులు పక్కా ప్రణాళికతో స్కెచ్ వేసి కోర్టులో కేసు నమోదు చేశారని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నిజాంపేట్ కార్పొరేషన్ లో సర్వేనెంబర్ 233/1లో 4.19 ఎకరాల ప్రభుత్వ స్థలం కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణం కోసం కేటాయించారని కార్యాలయం నిర్మాణానికి రూ.10 లక్షల నిధులను సైతం కేటాయించి ఎన్నికలలో లబ్ధికోసం బిఆర్ఎస్ ఎమ్మెల్యే కేపి వివేకానంద నిర్మాణం కోసం పునాదిరాయి కూడా వేశారని, మంగళవారం కొందరు ప్రైవేటు వ్యక్తులు డబ్ల్యూపి18995/2024 ప్రకారం కేసు నమోదు చేశారన్నారు.

100 కోట్ల విలువైన కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ స్థలమును ప్రైవేటు వ్యక్తుల పరంకాకుండా కోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేయకుండా స్థానిక కాంగ్రెస్ సీనియర్ నేత అధికారులను పిలిపించి ఎట్టి పరిస్థితుల్లో కౌంటర్ దాఖలు చేయకూడదని హుకుం జారీ చేసినట్లు వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించిన విలువైన స్థలాన్ని కబ్జాదారుల పాలు కాకుండా కాపాడవలసిన నేతలు వారికి వత్తాసు పలుకుతూ కోర్టులో సైతం కౌంటర్ ఫైల్ దాఖలు చేయకుండా అధికారులపై ఒత్తిడి తేవడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయ నిర్మాణం కోసం కేటాయించిన స్థలం ఆక్రమణ కేస్ విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే ప్రజాక్షేత్రంలో నిలబెడతామని ఆకుల సతీష్ వివరించారు.

# నేడు రుణమాఫీ సంబరాలు

**కొల్చారం జూలై 17 ( నినాదం న్యూస్)**

రైతు రుణమాఫీ సంబరాలు గురువారం భారీ ర్యాలీలతో నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి లాంచనంగా రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్న సందర్భంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టనున్నారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంగాల నాయకులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు సింగిల్ విండో చైర్మన్లు రైతులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు.్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రైతులు పాల్గొని ఈ ప్రజా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజలకు సేవ చేయడానికి కాంగ్రెస్ పార్టీ ఉందని తెలియజే చెప్పడానికి పెద్ద ఎత్తున రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని భారీ ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమం అనంతరం కొల్చారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2 గంటలకు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం రైతులకు స్వీట్లు పంపిణీ రైతు రుణమాఫీ సంబరాలు జరుపుకోవడానికి నిర్ణయించారు. కావున కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఇట్టి కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ఘనంగా పండుగల సాయన్న జయంతి

## చేవెళ్ల మండల యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్



**చేవెళ్ల జులై 17( నినాదం న్యూస్):**

రజాకార్లు జమీందారులు భూస్వాముల గుండెల్లో రైలు పరిగెత్తించి, పేద ప్రజలను ఆదుకున్న మహనీయుడు, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగల సాయన్న అని చేవెళ్ల మండల యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్ అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో మహనీయుడు పండుగల సాయన్న జయంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల యువజన అధ్యక్షుడు తెలుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముదిరాజ్ నాయకులతో కలసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత పండుగ సాయన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అయన ముదిరాజ్ కులానికే పరిమితం కాదని, ఆనాటి బహుజనులలో ఉన్న పేదలందరికోసం పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. పేదలు ఆకలితో అలమటించరాదన్న ఉద్దేశంతో జమీందారులను దోచి బహుజనుల పేదవారికి పంపిణీ చేశారని, భయంతో బతుకులీడ్చే బడుగు వర్గాల వారందరికి అన్నం పెట్టిన మహనుభావుడని, ఆయన కాలు మోపిన చోట పండుగే జరిగేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కావలి శ్రీనివాస్, ఈర్ల పల్లి నర్సింలు ,బట్టిగారి గణేష్,సునిగంటి శ్రీకాంత్, వెంకటేష్ పామేన, కృష్ణ మోహన్ పామేనా, ఊరడి రాం ప్రసాద్, తెలుగు రాజశేఖర్, శివరాజ్ చామంతి, బంగరి శివ కుమార్, కావలి శివ కుమార్, చామంతి శివకుమార్, చామంతి హరీష్,మరియు ముదిరాజ్ సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో

## మేయర్ ప్రత్యేక పూజలు

**కుత్బుల్లాపూర్, జులై 17 (నినాదం న్యూస్)**

తొలి ఏకాదశి పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ఆమె కుమారుడు యువ నాయకులు అభిషేక్ రెడ్డితో కలిసి నిజాంపేట్ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎల్లపుడూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండేలా చూడాలని శ్రీ సీతారామచంద్ర సమిని వేడుకున్నట్లు మేయర్ ప్రకటనలో వివరించారు.



# పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ప్రగతిశీల యువజన సంఘం**

**మునగాల,జులై 17(నినాదం న్యూస్):**

వర్షాకాలం దృష్ట్యా పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రవి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పంచాయతీల పరిధిలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి పంచాయతీలలో డ్రైనేజీ పూడికలు తీయించాలని, దోమల నివారణకు విధిగా దోమల మందు పిచికారి చేయించాలని,తాగునీరు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, త్రాగునీరు కలుషితం కాకుండా గ్రామాల్లోని ట్యాంకులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసి క్లోరినేషన్ చేయించాలని అధికారులను కోరారు. ప్రతి వీధి నందు విధిగా బ్లీచింగ్ చల్లించాలని, వీధులు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని పంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తోడు సీజనల్ వ్యాధులు,వైరల్ జ్వరాలు,డెంగీ,టైఫాయిడ్ లాంటి ప్రమాదకర జ్వరాలు ప్రజల దరిచేరకుండా ఉండాలంటే గ్రామాలలో మురుగునీటి ఆవాసాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అదేవిధంగా దోమల నివారణకు ఫాకింగ్ లాంటి చర్యలు తీసుకొని,త్రాగునీటి బోర్లు,బావులు,మురుగు కలవల వద్ద బ్లీచింగ్ క్రమం తప్పకుండా చల్లించాలని కోరారు.

# ఎంపీ ఈటెలను నూతన సంక్షేమ సంఘం సభ్యులు



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 7 (నినాదం న్యూస్)**

న్యూ లాల్ బహదూర్ నగర్ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నుకోబడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బుధవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను 125 డివిజన్ గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ బిజెపి నాయకులు రావుల శేషగిరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. కృతజ్ఞతా పూర్వకంగా పండ్లు పుష్పాలతో కూడిన గుచ్చము అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ప్రభాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి బాలస్వామి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ గడ్డమీద భరత్ కుమార్, ముత్యాల మహేష్ కుమార్, సలహాదారులు రాజబ్రహ్మం, యాదవ్ రెడ్డి, వెంకటేష్, కాలనీ సన్నిహితులు సత్యనారాయణ, రాచకొండ కుమార్, జగదీష్ గుప్తా నాయకులు పాల్గొన్నారు.

# మేయర్ కులను నీలా గోపాల్ రెడ్డిని కలిసి పలువురు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, జూలై 17**

**(నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డిని కార్పొరేషన్కు చెందిన పలువురు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. అందులో భాగంగా నాయకులు ఏనుగుల రాజశేఖర్ రెడ్డి మేయర్ ను కలిసి ఈనెల 21న గురు పౌర్ణమి సందర్భంగా నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ పక్కన శ్రీ షిరిడీ సాయి బాబా మందిరంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా అంగన్వాడీ టీచర్లు మర్యాద పూర్వకంగా కలిసి అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించే అక్షరాభ్యాసం కార్యక్రమాలకు ముఖ్య అతిధులుగా హాజరు కాగలరని ఆహ్వానించారు.

# రైతులకు రుణమాఫీ పత్రాల పంపిణీ

**కోదాడ,జూలై 17 (నినాదం న్యూస్):**

కోదాడ మండలం కాపుగల్లు రైతు వేదికలో, అనంతగిరి మండలం త్రిపురవరం రైతు వేదికలో, చిలుకూరు మునగాల నడిగూడెం మండల కేంద్రాల్లో రేపు గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ పత్రాల పంపిణీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు కోదాడ ఆర్డిఓ సిహెచ్ సూర్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ వేడుకలకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ వేడుకల కార్యక్రమానికి రైతులు మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

